విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 13 జులై 2025 8 పేజీలు

‘విజయవాడ-గుంటూరు’కు కేంద్ర అవార్డులు

- స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో సూపర్ స్వచ్ఛత లీగ్‌లో ఎంపిక
- ప్రజలు, కార్మికులు సిబ్బంది వల్లే సాధ్యం : విజయవాడ నగర మేయర్ భాగ్యలక్ష్మి

స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో సూపర్ స్వచ్ఛత లీగ్‌లో విజయవాడ, గుంటూరు నగరపాలక సంస్థలు ఎంపికైందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కార్పొరేషన్లు స్వచ్ఛ సర్వేక్షన్ 2024కు ఎంపికవగా.. వాటిల్లో విజయవాడ, గుంటూరు నగరపాలక సంస్థలు ఉన్నాయి. స్వచ్ఛ సూరప్‌లీగ్ సిటీస్ విభాగంలో నగరాలు ఉన్నాయి...

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ / గుంటూరు కలెక్టరేట్ : స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో సూపర్ స్వచ్ఛత లీగ్‌లో విజయవాడ, గుంటూరు నగరపాలక సంస్థలు ఎంపికయ్యాయి. శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జూలై 17 దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరగబోవు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం 2024లో ప్రెసిడెంట్ ద్రౌపతి ముర్ము చేతుల్లో మీదుగా అవార్డును అందుకోబోతున్నట్లు తెలిపారు. ఇందుకు ముఖ్య కారకులైన నగర ప్రజలు, పారిశుధ్య కార్మికులు, సిబ్బందే కారణమని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నగర కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా మొట్ట మొదటిసారిగా సూపర్ స్వచ్ఛతా లీగ్ ప్రవేశపెట్టిన తొలి ఏడాదిలోనే లీగ్‌లో విజయవాడ నగరం ఎంపికవటం గర్వకార ణమని, ఇండోర్, నవి ముంబై, సూరత్ నగరాల జాబితాలో విజయవాడ నగరం కూడా చేరినందుకు తమకెంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డు నగర ప్రజలు, పారిశుధ్య కార్మికులు స్వచ్ఛ సర్వేక్షన్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిదని తెలిపారు. 2024 విజయవాడలో తీవ్రమైన విపత్తు అయిన బుడమేరు వరదలు సంభవించినప్పటికీ గతేడు కంటే ఎక్కువగా అత్యుత్తమ స్థానాల్లో ఉన్న నగరాలతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్‌లో విజయవాడ స్థానం దక్కించుకోవడం గొప్ప విషయమన్నారు. విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవల ప్మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్‌కుమార్, డిఎంఎ పి.సంపత్‌కుమార్, స్వచ్ఛ ఆంధ్ర ఎండీ వి.అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో విజయవాడ నగరం పదివేల పారిశుధ్య కార్మికులతో, 200 మందికిపైగా అధికారులతో 32కుపైగా ఐఏఎస్ అధికారులతో వరదల వల్ల వచ్చిన వ్యర్థాలకు, వ్యర్థ నిర్వహణ -మిగతా 2 లో ...

ఆక్రమణలు లేకుండా చర్యలు

తెనాలిలో ఖాళీ స్థలాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పట్టణంలో పలు మున్సిపల్ ఖాళీ స్థలాలను శనివారం మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలు పలుచోట్ల ఆక్రమణలు గుర్తించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ స్థలాలు ఆక్రమణలు జరగకుండా సద్వినియోగం చేసుకునేందుకు పిల్లలకి క్రీడా ప్రాంగణంగా వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసే విధంగా కసరత్తు చేయమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం బాలాజీరావుపేట, మారీసుపేట ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ఆకస్మికంగా పరిశీలించారు. పలుచోట్ల రోడ్లపైనే వ్యర్థాలు, మురుగుతో నిండిన కాలువలను చూసి అధికారులు, సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయించారు. స్థానికులను అడిగి -మిగతా 2 లో ...

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు ‘పేట’ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలి
- ఆగష్టు 1, 2 తేదీల్లో జిల్లా మహాసభలు
- మహాసభల ర్యాలీలో వేలాదిగా పాల్గొనాలి
- జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కి ఎంతో ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటలో ఆగస్టు నెల 1, 2 తేదీల్లో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. ఆర్టీసీ డిపో రోడ్డులోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో దోనేపూడి శంకర్ ఎన్టీఆర్ జిల్లా మహాసభల వివరాలను ఆయన వెల్లడించారు. ఆగస్టు 1వ తేదీన ఉదయం 10 గంటలకు డిపో సెంటర్లో ఉన్న పిల్లలమర్రిభవన్ నుండి బలుసుపాడు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దోనేపూడి శంకర్ తెలిపారు. అనంతరం అదే సెంటర్లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. 2వ తేదీ ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. 1వ తేదీన జరిగే ప్రదర్శనలో వేలాదిమంది కార్మికులు కర్షకులు, రైతులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందిన జగ్గయ్యపేటను పారిశ్రామిక కారిడార్‌గా ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో కార్మిక సంఘాలను స్థాపించి కార్మికుల పక్షంగా ఎన్నో పోరాటాలను చేసిన మాజీ ఎమ్మెల్యే పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. జగ్గయ్యపేటలో రైల్వేస్టేషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డ్ తరలింపు, నియోజకవర్గంలోని మున్నేటిపై ఏర్పాటు చేసిన పోలంపల్లి ప్రాజెక్టు, లింగాల వద్ద ఉన్న బ్రిడ్జి, కే.అగ్రహారం వద్ద పాలేటి పై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, నూతనంగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలపై కూడా -మిగతా 2 లో ...

నిరుద్యోగ భృతి చెల్లించాలి

- 14న పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం నారా చంద్రబాబునాయుడు వెంటనే నెరవేర్చాలనీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగం - యువతకు హక్కు ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని డిమాండు చేశారు.సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని, రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ అన్నారు. అమరావతిని జీవనాధారంగా గుర్తించి 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ డిమాండు -మిగతా 2 లో ...

పేర్ని నానిపై టీడీపీ నేతల ఫైర్

తాలుకా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రెండు, మూడు రోజులుగా వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో పేర్ని నాని చేసిన విద్వేషకరమైన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల టీడీపీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం తాలుకా పోలీస్ స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కన్ను కొడితే చీకట్లో అన్నీ జరిగిపోవాలి అంటూ పేర్ని నాని వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడంపై ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి పేర్ని నాని పై బందరు మండల టీడీపీ మండల కార్యదర్శి కాటం మధుసూధనరావు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు తలారి సోమశేఖర్, పార్టీ నాయకులు లంకె శేషగిరి, వక్కపట్ల శ్రీను తదితరులు పాల్గొని తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

'విజయవాడ-గుంటూరు'కు కేంద్ర అవార్డులు

చేయటంలో విజయవాడ జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారాన్ని అందుకోబోతుందని తెలిపారు. ఈ పురస్కారం కేవలం విజయవాడ నగరానిదే కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటిదని ఆయన పేర్కొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు గుంటూరు నగరం ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో శనివారం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో గుంటూరు నగరం స్థానం సాధించిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు నగరాలు ఎంపిక అయ్యాయన్నారు. అందులో 3 నుంచి 10 లక్షల జనాభా నగరాల్లో గుంటూరు నగరం స్థానం దక్కించుకుందన్నారు. ఈ నెల 17వ తేదీన న్యూ ఢిల్లీలోని విద్యా భవన్‌లో రాష్ట్రపతి అవార్డ్‌లను అందిస్తారని, జీఎంసీ నుంచి నగర మేయర్, కమిషనర్ అవార్డ్ స్వీకరణ చేస్తారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో గుంటూరు నగరం నిలవడంలో కృషిచేసిన ప్రజారోగ్య సిబ్బంది, అధికారులు, ప్రజలకు అభినందనలు తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ఈ మహాసభలలో చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ద్వితీయ మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మాణెట్టి రమేష్‌బాబు, మండల సహాయ కార్యదర్శులు భోగ్యం నాగులు, షేక్ కరీం, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు లేకుండా చర్యలు

సమస్యలు తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులను ఉపేక్షించవద్దు మంత్రి నాదెండ్ల :

స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన శాంతిభద్రతలపై జరిగిన సమీక్షలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని మాట్లాడుతూ తెనాలిలో నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అసాంఘిక శక్తులను ఉపేక్షించవద్దని మంత్రి నాదెండ్ల మనోహర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గంజాయి నిర్మూలన చర్యలను గురించి అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీ జనార్ధనరావు, సిఐలు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలి

చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 14 వ తేదీ పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువత పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి కే.మల్లికార్జున్,లక్ష్మీపతి,వెంకటేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి పైకి సులభంగా చేరుకునేలా ... ఈఓ శ్రీనా

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): బెజవాడ దుర్గమ్మను దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రిపై సులభంగా చేరుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలపై కసరత్తు చేస్తున్నట్లు ఆలయ ఈవో శీనా నాయక్ అన్నారు. శనివారం దేవస్థాన కార్యాలయంలో నగర పోలీస్ అధికారులు, దేవస్థానం సిబ్బంది, వేదిక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ నుండి ఇంద్రకీలాద్రి పై చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. భక్తుల సమస్యల పై ప్రత్యామ్నాయ మార్గాలు గురించి, టోల్ గేట్ మార్పు చేసే గురించి చర్చించారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హోల్డింగ్ ఏరియా అభివృద్ధి, కనకదుర్గ నగర్, దుర్గాఘాట్‌లో సమాచారం కేంద్రం ఏర్పాటు, భక్తుల సౌకర్యం పాలనా వికేంద్రీకరణ కొండ దిగువనే పలు సౌకర్యాల ఏర్పాటు గురించి పోలీస్ అధికారులతో ఈవో వివరించారు. కొండ కింద దేవస్థాన ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయ సంస్కృతిక ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏడీసీపీ జీ.రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, సీఐ గురుప్రకాష్, ఆలయ ఏఈఓ కోటేశ్వరరావు, రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సభకు డుమ్మాకొట్టిన కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక లింగవరం రోడ్డులోని కె కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైసిపి సభకు ముఖ్య నాయకులు ఎవరు పాల్గొన లేదు. అయితే పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరైయారు. శనివారం సాయంత్రం రీకాలింగ్ చంద్రబాబు, బాబు షూరిటీ మోసం గ్యారంటీపై వైసిపి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) హాజరు కాలేదు. ఈ సభలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ టిడిపి, జనసేన నాయకులు ఎన్ని అంటకాలు సృష్టించిన వైసిపి నాయకత్వం భారీగా రావడం తమకు ఎంతో అనందంగా ఉందన్నారు. టిడిపి పాలనపై ప్రజలు తిరగు బాటు చేసి మళ్ళి జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం ఖాయమన్నారు. గుడివాడలో మళ్ళి కొడాలి నాని తన సత్త ఏమిటో చూపిస్తారన్నారు. అనారోగ్య సమస్య వల్ల అయన సభకు హాజరు కాలేదన్నారు. మాజీ మంత్రి కొడాలి నెతృతంలో ఈ సభకు తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, నందివాడ ఎంపిపి పెయ్యిల ఆదాం, జిల్లా నాయకులు మెరుగుమాల కాళీ, అద్దేపల్లి పురుషోత్తం, అబూ, జాన్‌విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

సాయి కుమార్‌కు స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ న్యూజనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్‌కు స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు దక్కింది. గురు పౌర్ణమి సందర్భంగా ఈ పురస్కారని ఆయన అందుకున్నారు. విజయవాడ భవన్నారాయణవీధిలో 16ఏళ్లుగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సేవా సంస్థను కొనసాగిస్తున్నారు. ముగ్గురు మిత్రులతో కలిసి రోజుకు రూపాయి చొప్పున నెలకు 30 రూపాయలు కాకుండా, తనకు హోంగార్డ్ ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతంలో తీసి డబ్బునుతో సంస్థను మొదలు పెట్టారు. ఆకలితో ఉన్న వాళ్లకి అన్నం పెడుతూ, ఎంతో మంది అనాధులకు పేదలకు, దివ్యాంగులకు, క్షతగ్రాతులకు, హిజ్రాలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు భోజనాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఉచిత విద్యతో పాటు అన్ని రకాల వ్యాధులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించారు. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తుగా స్వామి వివేకానంద ఆదర్శ రత్న సమ్మాన్ అవార్డు దక్కింది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రముఖులు అభినందలు తెలిపారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : డీసీపీ

విశాలాంధ్ర నందిగామ:- సబ్ డివిజన్ పోలీసు లు తమ విధులు పకడ్బందీగా నిర్వహించాలని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీసీపీ మహేశ్వర రాజు ఆదేశించారు శనివారం ప్రైవేటు హోటల్ నందు నిర్వహించిన క్రైమ్ మీటింగ్ లో ఏసిపి తిలక్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నందిగామ సబ్ డివిజన్ పరిధిలో నిత్యం ఈగల్ టీంలు టాస్క్ ఫోర్స్ టీంలు తనిఖీలు నిర్వహిస్తాయని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మహిళల భద్రత పై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని స్కూల్ మరియు కాలేజీలకు వెళ్లే విద్యార్థినిలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్స్ కాలేజీలు వద్ద శక్తి టీంలు నిరంతరం నిఘా ఉంటుందని ప్రజలు తమకు ఎటువంటి సమస్య ఉన్న పోలీసులను ఆశ్రయించవచ్చని ప్రజల సమస్యలు పరిష్కరించడానికే పోలీసులు ఉన్నారని తెలిపారు అదే విధంగా ట్రాఫిక్ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన అన్నారు ఈ క్రైమ్ మీటింగ్ లో ఏసిపి తిలక్ నందిగామ సిఐ వై వి ఎల్ నాయుడు రూరల్ సీఐ చవాన్ జగ్గయ్యపేట సిఐ నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

చదువే శక్తి... ఆలోచనే ఆయుధం

- కృష్ణా వీసీ ప్రొఫెసర్ కె.రాంజీ
- వేడుకగా కేబీఎన్ గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యువతరంలో ఉత్సాహం, చైతన్యం, ఆత్మవిశ్వాసం, ప్రపంచాన్ని మార్చగల శక్తి కలిగి ఉన్నాయని, వారి ఆలోచనల ఆయుధాలతో విజయాన్ని తేలికగా సాధించగలరని కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రాంజీ అన్నారు. కేబీఎన్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే, ప్లేస్ మెంట్ డే శనివారం వేడుకగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాంజీ మాట్లాడుతూ చదువుని మించిన శక్తి ప్రపంచంలో లేదన్నారు. ప్రయత్నించడం మానుకోవటమే నిజమైన అపజయం అని, పరాజయాలను సాకుగా చూపించి నిస్తేజంగా మారటం తగదని విద్యార్థులకు సూచించారు. యువత సాంకేతికత, కమ్యూనికేషన్, సృజనాత్మకతలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉందని, వారి ఆలోచనలు, కార్యాచరణలు దేశ దిశను మార్చగలవన్నారు. అధునాతన సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించటం కోసం కెబిఎన్ కళాశాల చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ నైతిక విలువలు, సంస్కారం, దేశభక్తి మాత్రమే చదువుకు పరిపూర్ణత్వం తీసుకువస్తాయన్నారు. కెరీర్ పరంగా అడ్డంకులు తప్పనిసరిగా వస్తాయని, చక్కటి ఆలోచనతో వాటిని పరిష్కరించుకోవటమే విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో 17 కోర్సుల్లో 579 పట్టాలు, ప్లేస్ మెంట్ పరంగా 389 మంది డిగ్రీ విద్యార్థులకు, 124 మంది పి.జి విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉన్నత విద్య, లక్ష్యసాధన మీద దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కెరీర్ పరంగా విద్యార్థులకు తగిన సూచనలు చెయ్యటానికి కాలేజీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో కలవపాముల అభివృద్ధికి బాటలు

కేంద్ర బృందం ప్రతినిధి ప్రభాస్ శర్మ ప్రశంస

విశాలాంధ్ర, ఉయ్యూరు : అభివృద్ధికి చిరునామాగా కలవపాముల గ్రామం ముందుకు సాగడం అభినందనీయ మని కేంద్ర పరిశీలనా బృందం అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని కలవపాములో శనివారం కేంద్ర బృందం విస్తృతంగా పర్యటించారు . ముందుగా స్థానిక పశువుల ఆసుపత్రి, జడ్పీ హైస్కూల్ ,అంగన్వాడి కేంద్రం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు సిసి రోడ్లు తోపాటు ఆర్బీకే, గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల అభివృద్ధిపై ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన గృహాలను సందర్శించి లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు సక్రమంగా అందాయ్యా లేదా అని వివరాలు అడిగి తెలు సుకున్నారు. స్థానికులు లబ్ధిదారులు ఇచ్చిన సమాధానం తో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ప్రతినిధి ప్రభాస్ శర్మ చివరగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామస్థాయి లో జరుగుతున్న అభివృద్ధి పనులు అందుకుగాను ఖర్చు చేసిన విధివిధానాలు కేంద్ర ప్రభుత్వనిధులు సద్విని యోగం చేశారా ?లేదా ? అని ,సచివాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పరిధిలో ఉన్న స్థానికులతో వ్యక్తిగతంగా మాట్లాడి గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఈ అవకాశాన్ని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధి గా భావించి ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామాన్ని అన్నింట అభివృద్ధి పరచుకోవ డమే లక్ష్యంగా పాలకవర్గాలు అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పాడి రైతుల అభివృద్ధి కోసం పసువు సంపదను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం డైరీ ఫార్మ్‌లను అత్యంత ఎక్కువ సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. దీనికి తోడు మహిళా శక్తిని పెంపొందించేందుకు గ్రామస్థాయిలో సామాజిక భవనాలు నిర్మించుకోవచ్చని సూచించారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ఇతర ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పాఠశాలల్లో బోధన విధానాన్ని,విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సౌకర్యాలు మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువ మందికి పని దినాలు కల్పించాలని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టడంలో ఆ పథకం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. దీనికి తోడు ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నిర్మించిన గ్రామ సచివాలయం ఆర్ బి కే వెల్నెస్ సెంటర్లతోపాటు సిసి రోడ్లు డొంక రోడ్లు పరిశీలించారు. ఈ పర్యటనకు జిల్లా డిఆర్డిపి పిడి హరినాథ్ లైసెన్స్ ఆఫీసర్గా వ్యవహరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోనుగుమాటి బాలస్వామి, ఎంపీడీవో శేషగిరిరావు , డిప్యూటీ ఎంపీడీవో ఏ ఎస్ ఆర్ కోటేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, విఆర్ఓ ప్రభాకర్ శాఖల జిల్లా మండల గ్రామస్థాయి అధికారులు విస్తృతంగా పాల్గొన్నారు.

విజయవాడలో డ్రగ్స్ కలకలం

ముగ్గురు యువకుల అరెస్టు

5 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ సింగ్ నగర్‌లో డ్రగ్స్ కలకలం రేపింది. విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 5 గ్రాముల మిథిలీన్ డయాక్సీ మిథైలాం ఫెటమైన్ (ఎండీఎంఏ) డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో విజయవాడ రూరల్ అంబాపురంకు చెందిన కౌశిక్(21), అమరావతిలో ఓ ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ చదివిన పూర్వ విద్యార్థులు గవర వెంకట శ్రీరామ మణికంఠ(24), ఆకాష్‌వర్ధన్(22)ను పోలీ సులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ డ్రగ్స్ ఎక్కడ నుంచి కొనుగోలు చేశారో, ముగ్గురు పాత్రపై పోలీసులు విచారిస్తున్నారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

డ్రోన్ కెమెరాతో పేకాట స్థావరాలపై దాడి

విశాలాంధ్ర-కూచిపూడి : డ్రోన్ కెమెరా సాయంతో జూదానికి, అసాంఘికకార్యక్రమాల నిర్మూలన చేసే కార్యక్ర మంలో భాగంగా కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధి లోని మొవ్వ మండలం భట్లపెనుమర్రులో ప్రయోగాత్మకంగా నిర్వ హించిన డ్రోన్.కెమెరాతో దాడితో సత్ఫలితం లభించిందని, మారుమూల పురాతన ఇంట్లో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను రూ. 2430 నగదుతో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై కేవీఎన్ విశ్వనాథ్ శనివారం తెలిపారు.

నీరు సక్రమంగా వాడుకోవాలి : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజకవర్గంలో రైతుల ఎదుర్కొంటున్న నీటి సమస్యపై ఇరిగేషన్ ఈ ఈ, డి ఈ, జె ఈ, లతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కాగిత. కృష్ణ ప్రసాద్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్లవల్లేరు లాకులు ద్వారా వచ్చే పంట నీరును సక్రమంగా అందించాలని, దిగువ ప్రాంతమైన కృత్తివెన్ను మండలానికి పూర్తిస్థాయిలో నీరు అందించి రైతులను ఆదుకోవాలని అలాగే మల్లేశ్వరం వంతెన దగ్గర 5 అడుగులు నీరు వచ్చేలా మెయింటెన్ చేయాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో డిసి చైర్మన్లు నీటి సంఘం అధ్యక్షులు మరియు మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చేలా కూటమి పాలన : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం అద్వితీయ పాలన అందించి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల మన్ననలు అందుకుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం పట్టణంలోని 19, 20, 23, 24 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒడిఒడిగా అమలు చేస్తున్నారని, వచ్చే ఆగస్టు 15 ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రానున్న నాలుగేళ్లలో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేసేలా కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పిన్నమనేని బాబ్జి, పంద్రాజు సాంబశివరావు, పోలాసి ఉమామహేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యసాయి, జానీ షరీఫ్, వేసిపోగు ఇమ్మానియేలు, అనుబంధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి : వీసీ రాంజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల భాష విభాగం సహా ఆచార్యులు డా. ఎం. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లేడియాంప్థిల్ సాంఘిక సంక్షేమ కాలేజ్ బాలికల వసతి గృహం-2 లో శనివారం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య రాంజీ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగంలో విస్తృత అవకాశాలు అభిస్తున్న తరుణంలో కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చు కోవలసిన అవసరం చాలా ఉందన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా క్రమం తప్పకుండా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహిస్తూ వందల మందికి కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తున్న కృష్ణా విశ్వవిద్యాలయ సహా ఆచార్యులు డా. కోటేశ్వర రావును ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అభినందించారు. కృష్ణా విశ్వవిద్యాలయం సహా ఆచార్యులు డా. కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ఇక్కడ చదువుతున్నా బాలికలకు ఆంగ్ల భాషపై పట్టు సాధించే ప్రక్రియలో భాగస్వాములు చేయడం ఈ కార్యక్రమ ఉద్దే శ్యమన్నారు. స్టార్ విద్యా సంస్థల అధినేత శ్రీరామ్ చేయూతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, కృష్ణా విశ్వవిద్యాలయం ఉద్యోగులు బాలికలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో రేపు అడ్మిషన్లు

విశాలాంధ్ర -విజయవాడ: డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ విడత ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష రాసి ఇంకనూ సీట్లు రాని విద్యార్థిని విద్యార్థులు కు ఈనెల 14వ తేదీ సోమ అడ్మిషన్లు నిర్వహించబడునని ఎస్సీఆర్ , కృష్ణ జిల్లా సమన్వయ అధికారి ఎ మురళీ కృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు..బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వీరవనేనిగూడెం కృష్ణ జిల్లా నందు బాలురకు , బాలికలకు కలిపి జరుగుతాయని తెలిపారు.కేవలం కృష్ణ జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో బాలికలు, వీరవనేనిగూడెం, బల్లిపర్రు, చల్లపల్లి మోటూరు బాలురు, రుద్రవరం పామర్రు గురుకుల పాఠశాలల్లో మిగిలివున్న పరిమితి సీట్ల కు స్పాట్ అడ్మిషన్లు అని తెలిపారు.ప్రరీక్ష రాసిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లాలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా కనపడని డేగ కన్నుల డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం చేసింది. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ ప్రదేశంలో నేరాలు జరిగేందుకు అవకాశం ఉంటుందో ఆ ప్రదేశాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడు విన్నూత ఆలోచనలతో పోలీస్ యంత్రాంగం ఆకతాయిల ఆట కట్టిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఆర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కోనేరు సెంటర్ మార్కెట్ రోడ్డు నందు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నారని గుర్తించిన పోలీసులు మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు తెలిపారు. కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు. ఈవ్ టీజర్లపై కూడా నిఘా పెట్టామని పోలీసులు తెలిపారు.

నేత్ర పర్వంగా నృత్యప్రదర్శనలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: శ్రీ అరుణోదయా కళాసమితి 7 వ వార్షికోత్సవం సందర్భంగా జీవీఆర్ సంగీత కళాశాలలో శనివారం నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు నేత్ర పర్వంగా సాగాయి. నాట్యాచారిణి మంజూష ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి, భరతనాట్యం సంప్రదాయంలో పలు అంశా లను ప్రదర్శించారు. కూచిపూడి సంప్రదాయంలో తాండవనృత్య కరి,బ్రహ్మాంజలి, దశావతార శబ్దం. అష్టలక్ష్మీ స్తోత్రం, తరంగం అంశాలను, భరతనాట్య 'సంప్రదా యంలో అలరింపు, జతిస్వరం అం శాలను ప్రదర్శించారు. అరుణోదయ కళాసమితి కార్యదర్శి మాధురి విజయ మోహనరావు నృత్య కార్యక్ర మాలను పర్యవేక్షించారు. సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కందుల లక్ష్మీనం 'సమ్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పలివేటి శివరామకృష్ణ, ఆశాజ్యోతి వికలాం గుల సేవా సంస్థ నిర్వాహకురాలు ఎమ్ మాధవీలత పాల్గొన్నారు. నాట్యాచారిణి పక్కి మంజూషను ఘనంగా సత్కరించారు.

LOST OF PASSPORT

I, ADUSUMILLI PRABHAKAR, S/o. Satyanarayana, R/o. D.No. 42-4-126B, Venkateswara Swamy Temple Street, Ramakrishnapuram, Vijayawada-520 003. I have my **Original Passport No. M726116, dt. issued on 05/11/1992** has been lost on **20-09-2023**, while I am travelling from my residence to Gandhinagar by my scooter. I, found that **my Original Passport was misplaced.** I, searched a lot but not found. So, I request the General Public, if any one found my passport please inform the same in above said address.

ఎన్టీఆర్‌కు భారతరత్న తక్షణమే ప్రకటించాలి

ఎన్టీఆర్ అభిమాన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు తక్షణమే ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది. విజయవాడ మహానాడు రోడ్డు లోని డీడీయు జీకేవై కార్యాలయం లో అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం ఉపాధ్యక్షులు వద్దేల్లి సాంబశివరావు అధ్యక్షతన అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ సమావేశం మన్నె సోమేశ్వరరావు నేతృత్వంలో శనివారం అభిమానుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు గల ఉమ్మడి 13 జిల్లాల కు చెందిన అభిమానులు పలువురు హాజరయ్యారు. ప్రధానంగా ఎన్టీఆర్ అభిమానులకు పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. విజయవాడ విమానాశ్రయా నికి ఎన్.టి.రామారావు విమానాశ్రయం గా పేరు పెట్టాలని సమావేశం కోరింది. తెలుగుదేశం పార్టీ మహానాడు ప్రతి ఏడాది మే 28 వ తేదీనే జరపాలని సమావేశం కోరింది. కడపలో జరిగిన మహానాడు లో ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయకపోవటం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధినాయకులు ఎన్టీఆర్ అభిమానులను విస్మరించడం శోచనీయం మని, 43 సంవత్సరాల నుంచి పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన అభిమానులకు ఇప్పటికైనా పార్టీ గుర్తించాలని కోరారు.

కొత్తగా పార్టీలోకి వచ్చినవారికి తగు ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇస్తున్న పార్టీ అధిష్టానం అభిమానులను మాత్రం పట్టించు కోవటం లేదని అభిమానులు వాపోతున్నారు. అభిమానులు అంటే వేరెవ్వరో కాదని ఎన్టీఆర్ అభిమానులని పార్టీ అధిష్టానం ఇప్పటికైనా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన అభిమానులను మాత్రం పట్టించుకోవటం లేదు అని పలువురు అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎన్.టి.ఆర్. అభిమానులు ఎస్.స్వామి, డా.కె.ప్రభాకరరావు, ఎ. సాంబశివరావు, యం వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు లతో పాటు దాదాపు 50 మంది అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పరిపాలన సాగిస్తూ సుపరిపాలనతో తొలి అడు గులు వేస్తూ ముందుకు సాగు తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మలపరాజుగూడెంలో ఎమ్మెల్యే పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధిపై సేకరించిన సలహాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఎంపీడీవోగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దయ్యాల సుహాసిని కూచిపూడిలో పర్య టించి కళాకారులతో చర్చలు నిర్వహించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కూచిపూడి నాట్య శిల్పారా మం నిర్వాహకులు, నాట్య లెజెండ్ కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాంతో ముచ్చటించారు. రాధేశ్యాంమాస్టారు ఆమెను శాలువాతో సత్కరించి గ్రంథాన్ని బహుకరించారు. పంచాయతీ కార్యదర్శి కెవి సోమేశ్వరరావు, విశ్రాంత కార్యదర్శి కే పుష్ప నాదం, జూనియర్ అసిస్టెంట్ ఏ రామ్ ఫణీంద్ర పాల్గొన్నారు

మహిళలకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిలో వినియోగించేం దుకు స్థానిక డ్వాక్రా మహిళలు (టైలర్స్) తయారు చేస్తున్న డ్రస్ (దుస్తులు)ల తయారీతో వారి కుటుంబాలకు మరింత ఆర్థిక చేయూత లభిస్తుందని మొవ్వ ఎంపీడీవో దయ్యాల సుహాసిని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె కూచిపూడి-పెదపూడి సెంటర్లోని శాంతి కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలతో డి.ఆర్.డి.ఏ. పిడి పర్యవేక్షణలో కూచిపూడి సెంటర్లో కొనసాగు తున్న టైలరింగ్ కేంద్రంలో మండలంలోని 20 మంది మహిళలకు కుట్టు శిక్షణనిస్తున్నరమ్య (టీచర్)తో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు తయారుచేసిన కూచిపూడి నాట్య డ్రస్సులను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు వెంపటి గోపాలకృష్ణ, వెలుగు ఏ.పి.ఎం. శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు



విశాలాంధ్ర-గుడివాడ : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు స్థానిక 11వ వార్డుల్లో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు ప్రారంభించారు. శనివారం 11 వార్డులో టిడిపి నాయకుడు సయ్యద్ జబీన్‌తో కలిసి దింట్యాల రాంబాబులు సీఎం నారా చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం రాము లక్ష్మని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, షేక్ కరిముల్లా, జానీ షరీఫ్, అబ్దుల్ మున్వార్, పట్టపు చిన్న, మల్లికా బేగం, పాల్గొన్నారు.

రామారావుకు నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ: కేర్ టేకర్ చే హత్య చేయబడిన బొద్దులూరి వెంకట రామారావుకు జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం శనివారం స్థానిక ఎన్టీయార్ కాలనీలోని స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ నెల 10వ తేదీన రాత్రి కేర్ టేకర్‌గా పనిచేస్తూ ఇంటి యజమానిని హత్యచేసి బీరువాలోని డబ్బు, నగలు దోచుకున్న ఘటనలో నేరస్థులను కఠినంగా శిక్షించాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు పోలీసు అధికారులను కోరారు. పరామర్శించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ ఎం వి బాబు, డి రాంబాబు, పొట్లూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కూచిపూడిలో 'వృక్షారోహణం'

విశాలాంధ్ర-కూచిపూడి : విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నిర్వహించే సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా శనివారం 'వృక్షారోహణం' నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం వెనక ఉన్న నాట్య పుష్కరిణిసమీపంలోనిగ్రామ దేవతగంగానమ్మతల్లి విగ్రహం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం ముఖ్యఅతిథిగాపాల్గొని మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ చేశారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం.

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ మరియు కూచిపూడి రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కూచిపూడి రవి ప్రకాష్ సిలికా నాంధ్ర సంజీవినీవైద్యాలయంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ శిబిరంలో సమతా శంకర నేత్ర వైద్యాలయం(ఉయ్యూరు)వైద్య డాక్టర్ హర్షిత పాల్గొని పరీక్షలు నిర్వహిస్తా రని అవసరమైన వారు ఈశిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మహంతి రాజాకి ఎమ్మెల్యే కాగిత పరామర్శ

విశాలాంధ్ర-పెడన: మాతృవియోగంతో బాధపడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్కు మహంతి రాజాని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం పరామర్శించి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో కృష్ణాజిల్లా శిష్ట కరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు వీణం. శ్రీనివాస్, రాష్ట్ర శి ష్టకరణం కార్యదర్శి మానాపురం గౌరీ శంకర్, మీడియా కన్వీనర్ దదిరావు వరప్రసాద్, పివిటి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

దమ్ము ట్రాక్టర్లతో రహదారులు ఛిద్రం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పోలాల్లో దమ్ము ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో రహదారులన్నీ ఛిద్రమవుతున్నాయి.పోలాల వద్ద బిగించాల్సిన దమ్ము చక్రాలు ముందుగానే బిగించి రహదారులు పై వెళ్ళటంతో రహదారులు ధ్వంసమవుతున్నాయని చక్రాలకి ఉన్న మట్టి సుద్దలు తో రోడ్ల పై వెళ్ళే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసు, రవాణాశాఖ అధికారులు పట్టించుకుని దమ్ము ట్రాక్టర్లు వల్ల వచ్చే ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

20న బీసీల సమస్యలపై ఛలో ఢిల్లీ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దేశంలో 50% పైబడి ఉన్న బీసీ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతూనే ఉంది ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న ఛలో ఢిల్లీ పిలుపు నిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ లగుడు గోవిందరావు తెలిపారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఛలో ఢిల్లీ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా బీసీ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించే విధంగా కృషి చేయటమే లక్ష్యంగా ఈ పిలుపు నిచ్చామన్నారు.బీసీ సామాజిక వర్గానికి జనాభా ప్రతిపదికన సామాజిక ఆర్థిక వివిన్న రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో పూర్తిగా అన్యాయం జరుగుతుందన్నారు. జనగణనతో పాటు కులగణను కూడా చేపట్టాలని, బీసీ సామాజిక వర్గానికి చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, వంటి ప్రధానమైన డిమాండ్లతో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నాం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు మరిచర్ల వెంకటేశ్వరరావు,సాయి కుమార్,రఘు సాయి, కిరణ్‌కుమార్,వెంకటేశ్వరరావు నాయుడు,హరిష్ నాయుడు వెంకట్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకి అంతరాయం

విశాలాంధ్ర-పమిడిముక్కల: పమిడిముక్కల సబ్ స్టేషన్ పరిధిలోని లైన్స్ మరమ్మతులు కారణంగా 13/07/2025 మరియు 14-07-25 (రెండు రోజులు) మండలం లోని, కపిలేశ్వరపురం, హనుమంతపురం, ముళ్ళపూడి, టి. జనంపూడి, వేల్పూరు, వీరంకి, అమీనాపురం, వీరంకిలాకు, పమిడిముక్కల, పైడికొండలపాలెం, ఆగినిపర్రు, మామిళ్లపల్లి, మేడూరు, ముదిరాజ్ పాలెం గ్రామాల కు కరెంటు ఉండదు. మధ్యాహ్నం 02:00 గంటల నుండి 06:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.కావున విద్యుత్ సరఫరా కి అంతరాయం కలుగునని విద్యుత్ అధికారి గోవిందరావు తెలిపారు.

పద్మశ్రీ సన్మాన సభకు హాజరవ్వండి: రావెళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సన్మానం ఈనెల 13వ తేదీ అనగా నేడు ఆదివారం గుంటూరు జిల్లా తాడేపల్లి నందు సి.ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో ఎస్ సి, ఎస్ టి, గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నందున కృష్ణ, గుంటూరు జిల్లాల ఎం ఈ ఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎం ఈ ఎఫ్ ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల ముఖ్య సలహాదారుడు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.

సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆత్మకూరు గ్రామంలో సీపీఐ మండల మహాసభ ఈ నెల 14న ఉదయం 10 గంటలకు జరుగుతుందని, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సీపీఐ ఎనలేని కృషి చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో భాగంగా పేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఆయా ప్రాంతాలలో ఇల్లు ఏర్పాటు చేసుకుని గత దశాబ్దాల కాలంగా నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టా ఇవ్వాలని, ఇంకా మిగిలిన వారికి కూడా ఇళ్ల పట్టాలను ఇవ్వాలని ఆయన కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల నడ్డివిరిచే విధంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. రైతుల నడ్డివిరిచే విధంగా నల్ల చట్టాలను అమలు చేస్తూ రైతాంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ సీపీఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. సీపీఐ పేద ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థి, యువజనుల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆత్మకూరు గ్రామంలో సీపీఐకి ఒక చరిత్ర ఉందన్నారు. గ్రామంలో సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, వార్డు మెంబర్లుగా విద్య కమిటీ చైర్మన్‌గా ఈ గ్రామ అభివృద్ధిలో సీపీఐ కృషి మరువలేనిదన్నారు. సీనియర్ నాయకులు దివంగత మర్రివాడ అయోధ్య రామయ్య సర్పంచ్‌గా 12 సంవత్సరాలు ఏకగ్రీవంగా పనిచేశారని గుర్తుచేశారు. పంచాయతీ కార్యాలయానికి ఉచిత స్థలాన్ని ఇచ్చి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. సీపీఐ ఎమ్మెల్యేగా వేములపల్లి శ్రీకృష్ణ పనిచేసిన కాలంలో ఆత్మకూరు గ్రామంలో కరెంటు, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారని చెప్పారు. వాసిరెడ్డి మల్లికార్జునరావు నాయకత్వంలో జాలాది ఆశీర్వాదం, కోటయ్య, ఆకుల శివరామకృష్ణయ్య, జాలాది జకరయ్య, మంచి పరిపాలన అందించారని, జాలాది ప్రసాద్ నాయకత్వంలో భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 36 ఎకరాలను పేద ప్రజలకు పంపిణీ చేశారని తెలిపారు. ఈ నెల 14న ఆత్మకూరు గ్రామంలో జరిగే మండల మహాసభను జయప్రదం చేయాలని జాలాది జాన్ బాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆత్మకూరు గ్రామ శాఖ కార్యదర్శి జాలాది విజయేందర్ రావు, కమిటీ సభ్యులు వెంగళ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి పలువురు కాంగ్రెస్‌లోకి..

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 2024 సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుంటూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉన్న షేక్ ఉస్మాన్, మరికొంతమంది ఏపీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి ముషిని శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఉస్మాన్ మాట్లాడుతూ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విడిచివెళ్ళినందుకు ప్రతిరోజూ బాధపడ్డానని, జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ జిల్లాలో సమూల మార్పులు చేపట్టడం జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలను చూసి తిరిగి కాంగ్రెస్‌లోకి రావడం జరిగిందని చెప్పారు. షర్మిలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన మాత్రమే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని, ఆమె నాయకత్వాన పార్టీలో పనిచేయడానికి వైసీపీ నుంచి జిల్లాలో కొంతమంది కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా అధ్యక్షుని సూచనలతో త్వరలో వారిని కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపిస్తానని తెలిపారు.

టీడీపీలో యాదవులకు సముచిత స్థానం

విశాలాంధ్ర-మంగళగిరి : 30వ వార్డు యాదవ పాలెం లో ఇటీవల నూతనంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన భైరబోయిన పద్మావతిని శనివారం తెలుగు దేశం పార్టీలోని యాదవ సామాజిక వర్గం నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా భైరబోయిన పద్మావతి, శ్రీనివాసరావు దంపతులను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దాసబోయిన సుందరరావు యాదవ్, పార్టీ రూరల్ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, నాయకులు శాలువాలతో సత్కరించి, బొకే అందజేశారు. అనంతరం దానబోయిన, పల్లబోతుల మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి యాదవ సామాజిక వర్గంకు పార్టీ సముచిత స్థానం ఇస్తుంద న్నారు. భైరబోయిన కుటుంబం పార్టీ ఆవిర్భావం నుంచి చేస్తున్న కృషిని గుర్తించి మంత్రి నారా లోకేష్, పద్మావతిని యార్డ్ డైరెక్టర్‌గా నామినేట్ చేయడం అభినందనీయమన్నారు. టీడీపీ అంటే బీసీలని, నాటి ఎన్టీఆర్ నుంచి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు పార్టీలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత భారతదేశంలో టీడీపీదని వారన్నారు. పద్మావతి రైతుల అభివృద్ధికి కృషి చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలా వెంకట నారాయణ, బత్తుల నాగరాజు, తోట కరుణ కుమార్, రుద్రు శ్రీనివాసరావు, చింకా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనకు సహకారం అవసరం

విశాలాంధ్ర-పొన్నూరు : దొప్పల పూడి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశంలో ఉత్తమ బోధనకు, క్రమశిక్షణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంయుక్త సహకారం ఎంతో దోహదపడుతుం దని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొల్లి విజయభాస్కర్ మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని, తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలు అవసరమని అన్నారు. తెలుగు ఉపాధ్యాయిని ఆర్.విజయకుమారి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చిన్న బొమ్మలు తయారుచేసి ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు.

ప్రహ్లాద భక్తి విజయం గ్రంథావిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని : విశ్వనాథ సాహిత్య అకాడమీ వాసిరెడ్డి వెంకటాద్రి అంతర్జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత రత్న త్యాగయ్య రచించిన ప్రహ్లాద భక్తి విజయం పుస్తకావిష్కరణ కార్యక్రమం వీవీఐటీ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా వీవీఐటీ విశ్వవిద్యాలయం చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ హాజరు కాగా విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షులు సింహ కౌటిల్య చౌదరి, డెలైట్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ కోగంటి రఘుకృష్ణ, శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శించబడిన ప్రహ్లాద భక్తి విజయం విశేషంగా ఆకట్టుకుంది.

శాంతి భద్రతల పరిరక్షణ కూటమితోనే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ ఎన్డీయే కూటమితోనే సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. శనివారం స్థానిక నల్లచెరువు, యతిరాజా నగర్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలను వివరిస్తూ, రూపొందించిన కరపత్రాలని ప్రజలకు వివరించి, వారి నుండి సమస్యలను స్వీకరించారు. 21వ డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా తయారు చేస్తామని ఎమ్మెల్యే హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్, చిన్న మస్తాన్ వలి (నన్నే) తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన ఆహారంగా సిరిధాన్యాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక జీవనశైలిలో ప్రధాన ఆహారంగా సిరిధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, ఆరికలు, సాములు, ఊదలు లాంటి వాటిని తీసుకోవాలని చిరుధాన్యాల నిపుణులు డాక్టర్ సరళ ఖాదర్ అన్నారు. సిరిధాన్యాలను ప్రధాన ఆహారంగా తీసుకోవటం వలన బీపీ, షుగర్ లాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు. స్థానిక కొర్నెపాడు గ్రామంలో రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కర్షక్ సేవా కేంద్ర నిర్వహణలో జరుగుతున్న మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం 'సిరి ధాన్యాలతో జీవన సిరి' అనే అంశంపై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సరళ ఖాదర్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలకు పరిష్కారం సిరిధాన్యాలన్నారు. వీటిని తీసుకోవటం వలన శారీరక శ్రమ కూడా ఉండాలని అన్నారు. రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జొన్నలు, సజ్జలు, వరిగలు లాంటి ఆహారాలను తీసుకుంటే భవిష్యత్‌లో ఆరోగ్యం పదిలంగా ఉండే అవకాశం మెండుగా ఉంటుందని చెప్పారు.

ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 1 గంటల వరకు స్థానిక వెనిగండ్ల గ్రామం బొడ్రాయి, గాంధీ బొమ్మ సెంటర్‌లో 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం' నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద, కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. నాడి పరీక్ష, కీళ్ళ నొప్పులు, డిస్క్ సమస్యలు, సయాటికా, పక్ష వాతం, మోకాళ్ళ అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మ వ్యాధు లు, సోరియాసిస్, ఫైల్స్, హెచ్ఐవీ, ఎయిడ్స్, వెన్ను పూస సంబంధిత వ్యాధు లు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు చేసిన మందులు ఇస్తారన్నారు. వెనిగండ్ల గ్రామ పరిసర ప్రాంతాలలో ఉన్న ఆరోగ్యాభిలాషులందరూ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండను నిలిపివేయాలి: వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అమెరికా వెన్నుదన్నుతో పాలస్తీనాలోని గాజాతో మొత్తం అన్ని ప్రాంతాలపై గత 20 నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండలో సుమారు 60వేల మంది పౌరులు మరణించారని, వీరిలో దాదాపు సగం మంది చిన్నారులు, మహిళలు ఉన్నారని శాసన మండలి మాజీ సభ్యులు లక్ష్మణరావు అన్నారు. 'పశ్చిమాసియా పరిణామాలు – భారత్ పై ప్రభావం' అనే అంశంపై స్థానిక గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు జరిగింది. విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎన్.భావన్నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా హాజరైన లక్ష్మణరావు ప్రసంగిస్తూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గమైన దాడి, ఇరాన్ మరియు ఇజ్రాయిల్ మధ్య జరిగిన యుద్ధం వంటి పరిణామాల ఫలితంగా పశ్చిమాసియాలోని పరిణామాలు ఆందోళనకరంగా పరిణమించాయని అన్నారు. ప్రపంచ చమురు మార్కెట్ పై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అమెరికాకు దీర్ఘకాలిక రాజకీయ, ఆర్థిక లక్ష్యాలు ఉన్నాయి. వాటిలో భాగంగానే అమెరికా తన రక్షణ రంగ ప్రయోజనాల కోసం ప్రపంచంలో యుద్ధాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. సాంప్రదాయకంగా అనేక దశాబ్దాలుగా భారత్ అవలంబించిన విదేశాంగ విధానాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రక్కన పడేసింది. అమెరికా కనుసన్నల్లో మన విధానం ఉండటం దేశ ప్రయోజనాలకు హానికరమైనదని అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానుష దాడిని వెంటనే నిలిపివేయాలని, అమెరికా అనుకూల విధానాన్ని విడనాడి భారత్ స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని భారత్ అనుసరించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. వివిధ సంస్థలు, సంఘాల తరపున ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, ప్రొఫెసర్ అంజిరెడ్డి, డాక్టర్ కొల్లా రాజమోహనరావు, వి.వి.కె. సురేష్, ఎన్.తాండవ కృష్ణ, విశ్రాంత ఇంజనీర్ జి.వెంకట్రావు, గూడవల్లి నాగేశ్వరరావు, అవధానుల హరి, ఎన్. సదాశివరావు, అబ్దుల్ సలీం, కె. నళినీకాంత్, ఎమ్.ఎ. చిష్టీ, కాపు శ్రీనివాస్, ఎమ్.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు 'రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్' ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని శ్రీ మౌర్య కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉదయం రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా గవర్నర్ ఉదయ్ పిలాని (2026-27) ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా, కార్యదర్శిగా, ట్రెజరర్‌గా నియమితులైన డాక్టర్ ఆతుకూరి వీర, చెన్న సంతోష్ కుమార్, కోట మురళీకృష్ణలు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

కమ్యూనిటీ హాలుకు భూమి పూజ

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలోని వడ్డెర బజారులో కమ్యూనిటి హాలుకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమిపూజ చేశారు. శనివారం ఆ కాలనీలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిం టికి టీడీపీ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన భూమిపూజలో పాల్గొన్నారు. కమ్యూనిటి హాలు నిర్మాణానికి రూ20 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, ఎంపీపీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, సర్పంచ్ బాణావతు సరస్వతిబాలునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరి, బాలవెంకటేశ్వర్లు, కొమెర లక్ష్మయ్య, బాలరాజు, కర్నా సైదారావు, తోట అబ్బాయి, రంగా, మస్తాన్‌జాని, బాలకృష్ణ, కృష్ణ,పంగులూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షునిగా గంగినేని

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలం లోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన గంగినేని రాధాకృష్ణమూర్తిని టీడీపీ మండల అధ్యక్షునిగా నియా మకం చేసినట్లు పార్టీ కార్యాలయ వర్గం తెలిపింది. మండల అధ్యక్షు నిగా కష్టపడే వారికి అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతోనే ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు రాధాకృష్ణను నియమించినట్లు తెలిపారు. రాధాకృష్ణమూర్తి మాట్లా డుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేస్తానని, నాయకులందరిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. నాయకులకు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. తన ఎంపికకు కారకులైన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుకు, మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనాధ శవానికి ఆదర్శ ఫౌండేషన్ అన్ని తానై అంత్యక్రియలు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు పి.వి.సురేష్ బాబు, అధ్యక్షులు పువ్వాడ క్రిష్ణ, సభ్యులు నాగూర్ (సర్కార్), నాగార్జున, కామేపల్లి సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ. అనాధ శవాలకి అంత్యక్రియలు చేయడం అశ్వమేధ యాగం చేసిన పుణ్యాన్ని ఇస్తుందని చెబుతూ వినుకొండ పట్టణంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నాయి. సమాజ హిత కార్యక్రమాలు చేసే సేవా సంస్థలు ఈ సందర్భంగా ప్రేమ పూర్వక శాల్యూట్ చేశారు.

ఇళ్ల స్థలాల పంపిణీపై సమీక్ష

విశాలాంధ్ర-రొంపిచర్ల : తహశీల్దార్ కార్యాలయంలో శనివారం మండలంలో అర్హు లైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీపై సమీక్ష సమావేశం జరిగింది. తహశీల్దార్ బి.నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అందరికీ గృహాలు కార్యక్రమంలో భాగంగా అర్హులైన నిరుపేదల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వం నుంచి ఇల్లు, ఇంటి స్థలం పొందని గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. మండలంలో సొంత ఇల్లు, సొంత ఇంటి స్థలం లేని నిరుపేదలు ఇళ్ళ స్థలాల కోసం గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇళ్ళ స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఆర్జీతో పాటు రైస్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు జతపరిచి గ్రామ సచివాలయాలలో ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటేశ్వరరావు, వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని కేసానపల్లి గీతా గురుకులం ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రజలను ఆయన కోరారు.

పేదల ఆరోగ్యం, ఆనందమే ముఖ్యం: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించాలన్న సదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉండన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ. 2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 35వ వైద్య శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ (డీ.హెచ్.ఓ.ఎస్) వారు అందు బాటులోకి తెచ్చిన అధునాతన వైద్యపరీక్షల యం త్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్యపరీక్షలు చేయవచ్చని, అతి తక్కువ ఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వ హిస్తామని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియ చేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటిని వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వ హించిందన్నారు. కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్‌కు దక్కడం గొప్ప విషయమన్నారు. త్వరలోనే టీడీపీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేతృత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మదన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ

విశాలాంధ్ర - వినుకొండ : బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా వైసీపీ వినుకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమా వేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ పార్లమెంటు సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు పూనరి గౌతమ్ రెడ్డి, గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే కేవలం బ్రహ్మనాయుడు వల్లే అని, వినుకొండ అభివృద్ధి అంటే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా బ్రహ్మనాయుడు అంటే వినుకొండ అభివృద్ధి అని, అంతేకాదు ఒకసారి బ్రహ్మనాయుడు సొంత గ్రామాన్ని చూద్దాం, జీవి ఆంజనేయులు సొంత గ్రామాన్ని చూద్దాం, ఏ గ్రామం ఎక్కువ అభివృద్ధి చెందిందో ఎవరు ఎక్కువ అభివృద్ధి చేశారు అనేది కూడా మనం ఎప్పుడు చూసినా అర్థం అయిపోతుందని, ఆంజనేయులు సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయించింది బొల్లా బ్రహ్మనాయుడే అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు భయపడవద్దని, కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా భరించి రేపు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి 2.0 చూపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఖాట్మండ్ సభకు న్యాయవాది వేణుగోపాల్ ఎంపిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నేపాల్ రాజధాని ఖాట్మండులో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న 19వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డెమో క్రటిక్ లాయర్స్ సెమినార్‌కు హాజరుకానున్న భారతదేశ న్యాయవాదుల ప్రతి నిధి బృందంలో డెలిగేట్‌గా సత్తెనపల్లి న్యాయవాది, సామాజిక కార్యకర్త నరిశేటి వేణుగోపాల్ ఎంపికయ్యారు. నేపాల్ రాజధాని ఖాట్మండు ఇంటర్నేష నల్ ఎయిర్‌పోర్ట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ సెమినార్‌లో ప్రపంచ వ్యాప్తంగా న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులతో పాటు పలు సామా జిక, ఆర్థిక, రాజకీయ అంశాలు, న్యాయవాదుల రక్షణ తదితర అంశాలపై సెమినార్లు జరిపి ఇంటర్నేషనల్ డిక్లరేషన్ కాన్ఫరెన్స్ ఆమోదించనుంది. ఇండియా నుంచి డెలిగేట్‌గా సత్తెనపల్లి న్యాయవాది, సామాజిక కార్యకర్త నరిశేటి వేణుగోపాల్ ఎంపిక కావడం పట్ల న్యాయవాదులు, పురప్రముఖులు అభినందనలు తెలుపుతూ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఏ రాష్ట్రం లో లేని విధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలపరుస్తుందని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు అన్నారు. శనివారం దుగ్గిరాలలో సుపరిపాలనలో భాగంగా ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జనం మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని కొనియాడారు. రాష్ట్రాన్ని మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో తీసుకువచ్చిన పెను నూతన సంస్కరణలు వల్ల విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని, దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగి అత్యధిక మార్కులతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దు తున్నారని అన్నారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడూరు వెంకటరావు, మంగళగిరి నియోజకవర్గ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వతగిరి హర్ష, గద్దె శ్రీనివాస్, పటాన్ జున్ను ఖాన్, ట్రాక్టర్ సాధిక్, నక్కా చిరంజీవి దాసరి బాబురావు ,ఎద్దు ప్రసాద్ షేక్ కాలేషా, పఠాన్ లియాఖత్ ఖాన్ దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

వర్షాలు లేక బెట్టకొచ్చిన పత్తి పంట

విశాలాంధ్ర-దుర్గి : సకాలంలో వర్షాలు పడక పత్తి పంట బెట్టకొచ్చిందని, పత్తి పంటలో పచ్చ దోమ సోకిందని, దానిని నివారణ చేయాలని రైతులకు పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జీఎం జగ్గారావు సూచించారు. శనివారం దుర్గి మండలంలోని అడిగొప్పుల గ్రామంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి జీఎం జగ్గారావు పత్తి పంటలు పరిశీలించారు. పత్తి పంటలో ప్ర స్తుతం పచ్చ దోమ ఆశించిందని, దీని నివారణకు ఆసిటమీప్రిడ్ 1 లీటర్ నీటికి 1 గ్రాము కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం లోటు వర్షపాతం వలన పత్తి పంటలో మొక్కలు వడ పడడం జరుగుతుందన్నారు. మొక్కలు బెట్టను తట్టుకొనుటకు మాల్టీ కే 19:19:19ను 1 కేజీ మందును 100 లీటర్ల నీటితో కలిపి పిచికారీ చేయాలని లేదా నానో యూరియా 1 ఎంఎల్ 1 లీటర్ నీటితో పిచికారీ చేయాలని తెలియజేశారు.

రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-కారంపూడి: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందిచ్చే అన్ని పథకాలను, సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సలహాలను పాటిస్తూ యాంత్రికరణ పద్ధతులను అనుసరిస్తూ పంటలు సాగు చేయటం ద్వారా అధిక దిగుబడులు పొంద తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకో వాలని జిలా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు తెలియజేసారు. శనివారం మండల వ్యవసాయా ధికారి పొట్ల నరసింహ రావుతో కలిసి మండలంలో ప్రతి పొలాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా రైతులలో మాట్లాడుతూ ముందుగా వేసిన ప్రతి పైర్లు ఎటువంటి చీడపీడలు లేకుండా పంటలు ఆరోగ్యకరంగా ఉన్నాయని, పురుగుమందులు పిచికారి చేయాల్సిన అవసరం లేదన్నారు. వర్షాలు ఆలస్యం అవుతున్న కారణంగా ప్రతి పంట వేసిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను లైసెన్సు ఉన్న దుకాణాలలో కొనాలని, కొన్న రసీదులు భద్రపరుచుకోవాలని తెలిపారు. కల్తీ విత్తనాలు ఎవరు అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. విత్తన మొక్కజొన్న పంట వేసే రైతులు వ్యవసాయ శాఖతో అనుసంధానం చేసుకుంటూ వారికి తెలియ పరిచి, పంట వేసుకోవాలని, తద్వారా రైతులకు ఎటు వంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా వ్యవసాయిశాఖ వారు పర్యవేక్షణ చేస్తారన్నారు. పంట వేసిన ప్రతి ఎకరాన్ని రైతులు పంట నమోదు చేయించుకోవాలని, తప్పక పంటల భీమాను తీసుకోవాలని కోరారు. విపత్కర పరిస్థితులలో పంటల భీమా రైతులకు ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఏడీ ఏ జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ బాలు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము ఉప ఎంపీపీ పూర్ణ చంద్రరావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఆంజినేయులు, వ్యయసాయ శాఖా సిబ్బంది ప్రసన్న, హరిబాబు, వెంకటేష్, రమేష్, జగదీష్, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతోనే జాతి వికాసం: వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు కల్చరల్ : ఏ జాతి ప్రగతి అయినా విజ్ఞానం మీదనే ఆధారపడి ఉంటుందని, అందుకే విజ్ఞాన నిధుల వంటి గ్రంథాలయాలను కాపాడు కోవాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో శనివారం మేధామధనం పేరున నగరంలోని విభిన్న సామాజిక రంగాల ప్రము ఖులు, సాహితీవేత్తలతో సదస్సు జరిగింది. సదస్సుకు అరసం జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ పునర్వికాస మంటేనే ప్రశ్నించే ఆలోచనాతత్వానికి ప్రతీక అన్నారు. ఈ తత్వం సమాజంలో ఉండాలని, ఈ దిశగా కార్యాచరణలో ఉన్న గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కృషి అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరికే గ్రంథాలయ వ్యవస్థ మీద మంచి అవగాహన ఉందని, ఆయన ఒక్కరే గ్రంథాలయాలకు తగిన న్యాయం చేయగలరన్నారు. విప్లవ రచయితల సంఘం పూర్వ అధ్యక్షుడు సీఎస్ఆర్ ప్రసాద్ మాట్లా డుతూ సమాజంలో ప్రాధాన్యతలు మారిపోతున్న తరుణం లో వేదిక నిర్వాహకులు కూడా మరికొంత కొత్త విధానా లతో గ్రంథాలయ పునర్వికాస ఉద్యమాన్ని నడపాల న్నారు. నేడు ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ల కారణంగా ఎక్కడికీ వెళ్లకుండానే ఎవరికి కావలసిన పుస్తకాలు వారికి చేరువవుతున్నప్పుడు గ్రంథాలయాలను ఏ విధంగా కాపాడుకోవాలన్న అంశంపై చర్చ జరగాలన్నారు. డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ పెదనందిపాడులో 1910లో ఏర్పాటు చేసిన గ్రంథాలయం నేటికీ నిత్యం పాఠసేవలందిస్తోందన్నారు. గ్రంథాలయాలకు ఆదరణ తగ్గిందని ప్రభుత్వాలు భావించటం సబబు కాదని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కేవలం భావదా రిద్ర్యమే అడ్డు తగులుతోందని అంతకు మించి మరొకటి లేదన్నారు. కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి పొరుగున ఉన్న తమిళ, కన్నడ రాష్ట్రాలలో గ్రంథాల యాల పరిస్థితికి మన రాష్ట్ర గ్రంథాలయాల పరిస్థితికి ఎంతో తేడా ఉందన్నారు. తమిళం నుంచి ఇతర భాషలలోకి కానీ, ఇతర భాషలనుంచి తమిళంలోకి కానీ అనువాదమయ్యే పుస్తకాలకు అయ్యే ఖర్చు అంతా అక్కడి ప్రభుత్వాలే భరిస్తున్నాయన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాల పునర్వి కాసానికి ప్రణాళికా బద్ధమైన ఆలోచనలను సూచించారు. విద్యార్థుల చేత ప్రీ ప్రిపేర్డ్ మెటీరియల్స్ మాత్రమే చది వించక కనీసం వారాంతాలలోనైనా పాఠ్య పుస్తకాలను చదివించే ప్రయత్నం చేయాలన్నారు. మనసు ఫౌండేషన్ పక్షాన పారా అశోక్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఇప్పటికి రెండు కోట్ల యాభై లక్షల పేజీలను డిజిటలైజ్ చేసిందని. డిజిటల్ రూపంలో పుస్తకాలకు ఆదరణ పెరుగుతున్న మాట నిజమన్నారు. ప్రస్తుతం పాఠకులు పుస్తకాలలో కొత్తదనాన్ని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ నాయకుడు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణాలు, నగరాలతో పాటు పల్లెపల్లెనా గ్రంథాలయాలు రావాలన్నారు. సభాధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు వరల్డ్ క్లాస్ లైబ్రరీలను అమరావతిలో కడతామని మభ్యపెట్టడం సరికాదన్నారు. అక్కడ ఆ స్థాయిలో కట్టినా కట్టకపోయినా ఇప్పటికే ఉన్న గ్రంథాలయాలలో చాలా భవనాలు కూలిపోయే స్థితికి చేరాయని ముందు వాటిని సత్వరం బాగు చేయించాల న్నారు. మేధా మధనంలో గ్రంథాలయాల పునర్వికాసా నికి ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి వాటన్నిటినీ ప్రభుత్వానికి నివేదించాలని వేదిక నిర్వాహకులు భావిం చటం అభినందనీయమన్నారు. వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో వేదిక ఆవిర్భావం నుంచి నేటి దాకా జరుగుతున్న విష యాలను, అన్ని జిల్లాలలో మేధామధనం నిర్వహిస్తున్న తీరును వివరించారు. వేదిక సమన్వయకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ పాలకులకు భాష, గ్రంథాలయాల విలువ తెలియకపోవటం విచారకరమ న్నారు. కోట్లాది రూపా యలు గ్రంథాలయ సెస్సు రూపంలో వసూలవుతున్నా గ్రంథాలయాలకు ఖర్చు చేయకపోవడం ప్రభుత్వ అలస త్వమేనన్నారు. అనువాదకుడు కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వసూలు చేస్తున్న గ్రంథాలయ సెస్సు గురించి లోకాయుక్తలో న్యాయపోరాటం చేయాల న్నారు. సదస్సులో కథారచయిత కాట్రగడ్డ దయానంద్, నానా, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, మొహమ్మద్ అక్బర్, బాజీ మస్తాన్, ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల రావు, రచయిత పెనుమాక నాగేశ్వరరావు, పీవీ మల్లికార్జునరావు, ప్రొఫెసర్ సిహెచ్ సుశీలమ్మ, ఈపూరి వెంకటరెడ్డి, రచయితలు కోసూరి రవికుమార్, సుభాని, జిల్లా కన్వీనర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు తదితరులు విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు.

రేపు పులుపుల వెంకట శివయ్య వర్ధంతి సభ

ముస్తాబవుతున్న శివయ్య స్తూపం

విశాలాంధ్ర - వినుకొండ : స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ మార్క్సిస్టు మేధావి, ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో అగ్రగ ణ్యుడు కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య వర్ధంతి జూలై 14వ తేదీన జరగ నున్న సందర్భంగా పట్టణం లోని శివయ్య స్తూపం సెంటర్లో ఉన్న స్థూపాన్ని ఎరుపు రంగులతో అలంకరిస్తూ వర్ధంతి సభకి ముస్తాబు చేస్తున్నట్లు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ తెలిపారు. పట్టణంలో శివయ్య భవన్లో జరిగిన సమావేశంలో వినుకొండ నియోజకవర్గ పట్టణ మహాసభలు జరుగుతున్న సందర్భంగా అదే రోజు వర్ధంతి కావడం కార్యక్రమానికి ఘనంగా నిర్వహించడం కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. వినుకొండ నియోజకవర్గానికి మొట్టమొదటి కమ్యూనిస్టు శాసనసభ్యులుగా, తర్వాత 1962లో మరొక సారి పేద ప్రజల మన్ననలతో ఘనమైన విజయాన్ని సాధించిన పులుపుల వెంకట శివయ్య అని, ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో రాష్ట్ర మంతట మార్క్సిస్టు బీజాలు నాటి కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొలకలెత్తించారని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో ఆయన వేసిన మొలకలు మహావృక్షాలై మహో ద్యమాలై భాసిల్లా యని ఆయన అన్నారు. ఈ నేపథ్యం లో దేశమంతటా నియోజకవర్గ జిల్లా రాష్ట్ర జాతీయ మహా సభలు జరుగుతున్న సందర్భంగా మన వినుకొండ పట్టణంలోని 14వ తేదీన నియోజకవర్గ మహాసభ, ఆగస్టు 7, 8 తేదీలలోపల్నాడు జిల్లా మహాసభలు జరగనున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోరుకునే వారందరూ ఈ మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. స్థూపాన్ని పరిశీలించిన వారిలో మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు, పఠాన్ లాల్ ఖాన్, ఉలవలపూడి రాము, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, పూర్ల రామారావు, రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జునరావు, కొండ్రముట్ల చిన్న సుభాని, ఎం సుబ్బారావు, షేక్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

యస్‌యమ్ఇ బ్రాంచి (6830), గుంటూరు, డోరు నెం.3-28-1914, జ.సుదక్షిణదేవి కాంప్లెక్స్, 3వ అంతస్తు, క్రోమా మాల్‌పైన, బృందావన్ గార్డెన్స్ 3వలైను, మెయిన్ రోడ్డు, స్పెన్సర్స్ ఎదురు, గుంటూరు-522006, ఫోన్: 0863-2231313

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్థుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి(6830), గుంటూరు యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర దాల్ ప్రొడ్యూసర్స్, తరపున యజమాని : శ్రీ లేటు చాపరాల వెంకటేశ్వరరావు, తండ్రి: సి. హెచ్ వెంకటరామయ్య యొక్క చట్టబద్ధమైన వారసులు : శ్రీమతి మన్నె సీత కళ్యాణి, తండ్రి: లేటు శ్రీ చాపరాల వెంకటేశ్వరరావు**, డోర్ నెం.5-ఎఫ్1, లక్ష్మి లావణ్య కోల్డ్ స్టోరేజ్ వెనుకవైపు,ఏటుకూరు గ్రామం, లాల్‌పురం, గుంటూరు, గుంటూరు జిల్లా-522017, **హామీదారు : శ్రీ మన్నె సతీష్, తండ్రి: శ్రీ ఎం.బ్రహ్మేశ్వరరావు**, ఫ్లాట్ నెం.201, బ్లాక్-బి, చుట్టుగుంట ఎస్‌బిఐ దగ్గర, సాయి సౌందర్య సాధన అపార్ట్‌మెంట్స్,లాల్‌పురం రోడ్డు, గుంటూరు-520004, వారిని నోటీసులో ఉదహరించబడిన **ది.25-11-2024 నాటికి రూ.2,49,36,141.26 (అక్షరాల రెండు కోట్ల నలభై తొమ్మిది లక్షల ముప్పైఆరు వేల నూట నలభై ఒక్క రూపాయలు మరియు పైసలు ఇరవైఆరు మాత్రము)** ప్లస్ తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించనందున ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.06-12-2024 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీత/ హామీదారులు బకాయిసొమ్మును మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **ది.08-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకువారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **ది.25-11-2024 నాటికి రూ.2,49,36,141.26 (అక్షరాల రెండు కోట్ల నలభై తొమ్మిది లక్షల ముప్పైఆరు వేల నూట నలభై ఒక్క రూపాయలు మరియు పైసలు ఇరవైఆరు మాత్రము)** మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి(6830), గుంటూరు** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత/ హామీదారులు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్తుల వివరములు

శ్రీ వెంకటేశ్వర దాల్ ప్రొడ్యూసర్స్, గుంటూరు వారి కోసం తనఖావుంచబడిన ఆస్తుల వివరములు ఈ క్రింది విధంగా. (బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్థుల దస్తావేజుల వివరములు షెడ్యూలు-సి నందు పేర్కొనబడినవి).

షెడ్యూలు-సి (పార్ట్-1)

(హైపోథికేషన్ చేయబడిన ఆస్తుల వివరములు, అనగా దస్తావేజులలో పేర్కొన్న స్టాక్స్, పుస్తకములలోని అప్పులు, వినియోగించదగిన స్టోర్స్ & విడిభాగాలు మరియుహైపోథికేటెడ్ మూవబుల్స్, ప్లాంట్ & మిషనరీ మొదలైన వాటితో పాటు గల ఆస్తులు) (షెడ్యూలు-బి) (ప్రైమరీ)

షెడ్యులు ఆస్తుల వివరములు

ఆస్తి నెం.1: గుంటూరు ఎస్ఆర్ఓ నందలి ది.31-03-2009 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 2070/2009 ప్రకారం అమ్మకందారు మెస్సర్స్ జనచైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్ మాదల శకుంతల **చాపరాల వెంకటేశ్వరరావుకు కు విక్రయించిన ఆస్తి వివరములు.**

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, ఏటుకూరు గ్రామ పంచాయతి ఏరియా పరిధిలో, గుంటూరు సిటీ, ఏటుకూరు, రెవిన్యూ వార్డు నెం.60, ఏటుకూరు గ్రామ డి.నెం.5/ఎఫ్1 నందలి ఎ.3.45 సెంట్లు అందులోని ఎ.1.30 సెంట్లు ఆమోదించబడిన విజిటిఎం ఉడా ప్లాన్ ఎల్‌పి నెం.9/2008 ప్రకారం ప్లాట్లుగా మార్చిన 554 చ॥గ॥లు లేదా 463.19 చ॥మీ॥ల విస్తీర్ణం ప్లాట్ నెం.5లో గల స్థలము మరియు అందులో అసెస్‌మెంట్ నెం. 1021157099తో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఎసిసి రూఫ్ ఫస్ట్ ఫ్లోర్ గల భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : ఇతరులకు చెందిన స్థలం-65.0 అ॥లు, **దక్షిణం** : ఇతరులకు చెందిన స్థలం-77.9 అ॥లు, **పడమర** : 40అ॥ల వెడల్పు గల రోడ్డు- 63.3 అ॥లు, **ఉత్తరం** : ప్లాట్ నెం.6లోని స్థలం-77.9 అ॥లు. ఈ హద్దుల మధ్య 554చ॥అ॥లు లేదా 463.19 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందులోని ఆర్‌సిసి భవనంతో సహా.

ఆస్తి నెం.2: ఐటం నెం.1: **(గుడివాడ ఎస్ఆర్ఓ నందలి ది.18-08-2014న రిజిష్టర్ కాబడిన భూ విక్రయ దస్తావేజు నెం.140/2014** ప్రకారం **స్థిరాస్తి వివరములు. ఓ.ఎస్ నెం.70/1986 లోని ఈపి నెం.22/200** ప్రకారం **మన్నె సతీష్‌కు అనుకూలంగా గుడివాడ సీనియర్ సివిల్ జడ్జ్ తీర్పు మేరకు)** సూరపనేని సరోజిని కురిచేటి చంద్రశేఖర హనుమంత వర ప్రసాద్ కు అనుకూలంగా సమర్పించబడిన గుడివాడ ఎస్ఆర్ఓ నందలి ది.11-12-1984న రిజిష్టర్ కాబడిన రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2446/1984 ప్రకారం.

కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ జిల్లా, గుడివాడ టౌన్, రెవిన్యూ వార్డు నెం.17, చౌదరయ్యపేట, గుడివాడ ఆర్.ఎస్ నెం.185/2 నందలి 469 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం అందులో డోర్ నెం.17/318-1 మరియు అసెస్‌మెంట్ నెం. 1068007234తో గల డాబా ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : పోట్లూరి నాగభూషణంకు చెందిన స్థలం-59.0 అ॥లు, **దక్షిణం** : కె.టి.ఆర్ ఉమెన్స్ కాలేజి యార్డుకు చెందిన స్థలం-67.6 అ॥లు, **పడమర** : సుబ్బారావుకు చెందిన స్థలం-63.6 అ॥లు, **ఉత్తరం** : సూరపనేని సరోజినికి చెందిన స్థలం-70.6 అ॥లు. ఈ హద్దుల మధ్య 469 చ॥అ॥లు లేదా 381.67 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందులో కొత్తగా నిర్మించిన డాబా ఇంటితో సహా.

ఐటం నెం.2: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ జిల్లా, గుడివాడ టౌన్, ఆర్.ఎస్ నెం.185/2 నందలి 84 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు** : ఈ ఆస్తి మరియు పోట్లూరి నాగభూషణం ఆస్తికి మధ్యగల ఉమ్మడి ప్రహరీ గోడ-63.0 అ॥లు, **దక్షిణం** : ఈ ఆస్తి మరియు పార్ట్-1లోని ఆస్తికి మధ్యగల ఉమ్మడి ప్రహరీ గోడ-12.0 అ॥లు, **పడమర** : అమ్మకందారుకు చెందిన స్థలం-63.0 అ॥లు, **ఉత్తరం** : కె.టి.ఆర్ ఉమెన్స్ కాలేజికి వెళ్ళు రోడ్డు-12 అ॥లు. ఈ హద్దుల మధ్య 84 చ॥గ॥లు లేదా 69.92 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం.

ఐటం నెం.1 & ఐటం నెం.2 రెండూ కలిపి 469 చ॥గ॥లు+84 చ॥గ॥లు=553 చ॥గ॥లు లేదా 462.36 చ॥మీ॥లు.

ఈనోటీసు పరంగా పైన పేర్కొన్న ఖర్చులతో, సెక్షన్ 13లోని సబ్ - సెక్షన్ (4) మరియు పేర్కొన్న చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల ప్రకారం వివరించిన అన్ని లేదా ఏదైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ 13 ప్రకారం బ్యాంక్ యొక్క వ్రాతపూర్వక నోటీసు లేకుండా పైన పేర్కొన్న తనఖాఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని తెలియజేయడమైనది.

మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర దాల్ ప్రొడ్యూసర్స్, గుంటూరు వారి అభ్యర్థన మేరకు జారీచేయబడిన మరియు చెల్లించవలసిన బకాయి బిల్లులు, బ్యాంక్ గ్యారెంటీలు మరియు లెటర్ ఆఫ్ క్రెడిట్ క్రింద ఉత్పన్నమయ్యే బకాయిలను తిరిగి చెల్లించమని మీకు తెలియజేసే హక్కులను బ్యాంక్ కలిగి ఉంది.

చట్టంలోని ఏవైనా వర్తించే నిబంధనల ప్రకారం ఇది అవసరమని భావించినందున, చట్టపరమైన చర్యలపై అనేక ఇతర చర్యలను ప్రారంభించే బ్యాంక్ హక్కుకు ఈ నోటీసు పక్షపాతం లేకుండా ఉంది.

ప్రదేశం : గుంటూరు, తేది : 08-07-2025 **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌యమ్ఇ బ్రాంచి, గుంటూరు.**

ఎన్జీ రంగా సాహిత్య పురస్కారాలు-2025కు ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు కల్చరల్ : 'ఎన్జీ రంగా సాహిత్య పురస్కారాలు-2025కు రచయిత్రుల నుంచి కథా సంపుటాలను పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా 2021-2024 సంవత్సరాల మధ్య ఉభయ తెలుగు రాష్ట్రాలు, రాష్ట్రేతరులు, ఇతర దేశాలలో స్థిరపడిన రచయిత్రులు తాము ముద్రిత సంపుటాలను పోటీకి పంపవ చ్చని చెప్పారు. ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు ఇవ్వబడుతుందని, తమ కథా సంపు టాలు 4 ప్రతులు చొప్పున డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ 202, శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ, 2వ లైను, రామయ్య నగర్, ఒంగోలు 523002 ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెంబర్ 9849799711కు పంపాలని కోరా రు. విజేతల ఎంపికలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదేనని, వివరాలకు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు 9849497739, డాక్టర్ వెన్నిసెట్టి సింగారావు 9393015584, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు 9848351517లో సంప్రదించాలని తెలిపారు.

CHANGE OF SURNAME

I, RADHIKA DAYAMAYI NUMBURI (Old Name), W/o. **NAMBURI SURYA NARAYANA**, Resident of Door No: 12-25-38, Bhagat Singh Center, Kothapet, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my surname as **NAMBURI RADHIKA DAYAMAYI** (New Name) W/o. **NAMBURI SURYA NARAYANA**. Hereafter my surname is known as **NAMBURI RADHIKA DAYAMAYI** (New Name) W/o. **NAMBURI SURYA NARAYANA**.

CHANGE OF SURNAME

I, **NUMBURI SURYA NARAYANA** (Old Name), S/o. (Late) **NAMBURI VENKATA RAMA RAO**, Resident of Door No: 12-25-38, Bhagat Singh Center, Kothapet, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my surname as **NAMBURI SURYA NARAYANA** (New Name) S/o. (Late) **NAMBURI VENKATA RAMA RAO**. Hereafter my surname is known as **NAMBURI SURYA NARAYANA** (New Name) S/o. (Late) **NAMBURI VENKATA RAMA RAO**.

నేడు 'ఫిజియోథెరపి, నేత్ర వ్యాధుల'పై ఆరోగ్య సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 13న ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఫిజియోథెరపి, నేత్ర వ్యాధుల'పై ఆరోగ్య సభ జరుగుతుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోగ్యాభిలాషులం దరూ ఈ ఆరోగ్య సభను ఉపయోగించుకోవాలని ఆయన వెల్లడించారు.

బొమ్మిరెడ్డి వెంకటేశ్వర్లుకు నివాళి

విశాలాంధ్ర-దాచేపల్లి : స్థానిక ఐదో వార్డుకు చెందిన బొమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి శనివారం దాచేపల్లి వచ్చి ఆయన ఇంటిని సందర్శిం చారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భార్య, పిల్లలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ పరంగాను, వ్యక్తిగతంగాను కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కార్మికుల శ్రమను కార్పొరేట్లకు

తాకట్టు పెడుతున్న మోదీ : సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. శుక్రవారం రాత్రి మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో సీపీఐ శాఖా మహాసభ జరిగింది. ఈ సభకు శాఖ కార్యదర్శి మహంకాళి ప్రకాష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మోదీ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలు, సామాన్య ప్రజల బతుకులు భారమయ్యాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలు, సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యలను పరిష్కరించడంలో సీపీఐ ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు. ముందుగా మృతవీరులకు సంతాపాన్ని తెలియజేశారు. ఈ మహాసభలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, శాఖ సహాయ కార్యదర్శి బాణాల పుల్లమ్మ, బాణాల దాసు, నాగమ్మ, లక్ష్మీ, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కవి కమలారామ్‌కు ఎన్టీఆర్ అవార్డు

విశాలాంధ్ర-వినుకొండ: సాహితీరంగంలో తను చేసిన సేవలను గుర్తించి శనివారం హైదరాబాద్ త్యాగరాయగాన సభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు పురస్కారాన్ని పట్టణానికి చెందిన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షులు, రచయిత కమలారామ్‌కి అందించారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ, జాతీయ అధ్యక్షులు రాజకుమార్ , జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గంగా శ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అవార్డు తోపాటు గోల్డ్ మెడల్, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ అవార్డు పొందిన కమలారామ్ ను పట్టణానికి చెందిన కవులు, కళాకారులు, ప్రముఖులు, మిత్రులు,జనవిజ్ఞాన వేదిక నాయకులు, జాషువా సమాఖ్య కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

గ్రీన్ అమరావతే లక్ష్యం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతిని పచ్చని తోరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గార్డెనర్లు పని చేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి సూచించారు. అమరావతి గ్రీనింగ్ ప్రాజెక్టుల్లో పనిచేయడానికి 29 గ్రామాల నుంచి ఎంపిక చేసిన మహిళలకు రాష్ట్ర జీబీసీ ఆధ్వర్యంలో పచ్చదనంకు దోహదపడే మొక్కల పెంపకం, సంరక్షణపై 21 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి శనివారం సచివాలయ ప్రాంగణంలోని సీఆర్డీఏ నర్సరీలో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీ పార్థసారథి మాట్లాడుతూ గ్రీన్ అమరావతిగా తీర్చిదిద్దడానికి మూడు లక్షల మొక్కలు అవసరమని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళు గ్రామాలలో చెట్లను గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా వినూత్న జాతుల వృక్షజాలాన్ని అమరావతి నగరంలో పెంచే విధంగా ప్రతి గార్డెనర్ కృషి చేయాలన్నారు. గార్డెనర్లుగా శిక్షణ పొందిన వారు తాము స్వయంగా తయారుచేసిన ఆకర్షణీయమైన పుష్పగుచ్ఛాలను ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న గార్డెనర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంటీవీ శ్రీనివాసులు, సీఆర్డీఏ హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ ఎం.హరిప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ బి.జాన్ బెన్ని పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించుకోవాలి: లక్ష్మీపతి

విశాలాంధ్ర-తెనాలి : సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్డులో అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులను సోమవారంలోగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి తెలిపారు. వీటి వల్ల తహశీల్దార్ కార్యాలయం, 1టౌన్ పోలీసు స్టేషన్, కోర్టుకు వచ్చే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని, మురుగు కాలువలను శుభ్రం చేయడానికి అడ్డంకిగా మారాయన్నారు. షాపుల వారు మున్సిపాలిటీకి సహకరించాలని, లేదంటే ఆక్రమణలను తొలగించి ఖర్చు వసూలు చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక చంద్ర రాజేశ్వర రావు నగర్ కార్యదర్శుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం వెంటనే నిలుపుదల చేయాలని బిగించడం వలన ప్రజలకు ఏమాత్రం మేలు జరగదని కేవలం అదాని వ్యాపారం కోసం ప్రజలు నుంచి స్మార్ట్ మీటర్లకు రూ.15 వేలు వరకు ఖర్చు చేయడం, ఆ డబ్బును దఫాల వారీగా వివిధ చార్జీల పేరుతో ప్రజల నుంచి వసూలు చేయడం సరైంది కాదని అన్నారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో విద్యుత్ చార్జీలు భారీగా పెంచారని, మేము అధికారంలోకి వస్తే పెంచమని అట్లాగే సర్దుబాటు చార్జీలు సైతం తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తగ్గించకపోగా విద్యుత్ చార్జీలను పెంచి, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై పెనుభారం మోపుతుందని, దీనిని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.

కోట మాల్యాద్రి

అలాగే గత ప్రభుత్వం నుంచి సర్దుబాటు చార్జీల పేరుతో వసూళ్ళు చేయడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రస్తుత మంత్రి లోకేష్ విద్యుత్ మీటర్లను వ్యతిరేకించి బిగించడానికి వస్తే పగలగొట్టమని చెప్పడం దాన్ని మర్చిపోయి ఇప్పుడు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై రూ.15,435 కోట్ల భారాలు వేశారని, వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లరావు, దేవానాయక్, సభ్యులు చల్లా మరియదాసు, బత్తుల శ్రీను, మస్తాన్ బి, శివమ్మ, కాసిం, కరిమూన్ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలో ఉన్న ఒప్పంద ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న చేపట్టిన చలో విజయ వాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్(ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక చుట్టుగుంటలో ఉన్న శానిటరీ కార్యాలయం వద్ద కార్మికులను ఉద్దేశించి శనివారం ఆయన మాట్లాడారు. ఒప్పంద ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, ఉద్యానవనం, స్ట్రీట్ లైట్, వాటర్ వర్క్స్, గార్డ్స్, ఇన్ ఆఫీస్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్ సరెండర్ లీవ్, పీఆర్సీ, ఇంక్రిమెంట్లు, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు తెలియజేశారు. ఆయా డిమాండ్ల సాధన కోసం యూని యన్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన ప్రజాప్రతినిధు లకు వినతిపత్రం అందజేయడం జరిగిందని, 5వ తేదీన కమిషనర్లకు వినతిపత్రాలు అందజేయడం, 7న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 11న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, 12 నుంచి 14 గేట్ మీటింగ్‌లు నిర్వహించి 15న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కార్మికులతో పాటు గుంటూరు నగరంలోని మున్సిపల్ కార్మికులు, ఇతర మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని కార్మికులు పాల్గొన్నారు.

సజావుగా ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్(సీడీఈ) ఆధ్వర్యంలో జరుగుతున్న యూజీ, పీజీ, డిప్లమా కోర్సులకు సంబంధించి పరీక్షల కేంద్రాలను దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు శనివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. గుంటూరు జిల్లా పరిధిలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా డిగ్రీ కళాశాల తాడికొండ, ప్రభల లక్ష్మీనారాయణ మెమోరియల్ డిగ్రీ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించి తగు సూచనలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 114 పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న దూర విద్యా కేంద్రం పరీక్షలను సజావుగా నిర్వహించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా, పగడ్బందీగా నిర్వహించాలని ఆయా పరీక్ష కేంద్రాల అధికారులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. సెమిస్టర్ విధానంతో పాటు, వార్షిక, సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పరీక్షలు ఆగస్టు ఏడో తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు

నియోజకవర్గ సీపీఐ మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకూర పాడు : ఈ నెల 20వ తేదీన పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ 16వ మహాసభను జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో 1925 భారత కమ్యూనిస్టు పార్టీ అవిర్భవించిందని, భూస్వామ్యం, జమీందారీ, రైతాంగ పోరాటంలో న్యాయకత్వం వహించి నిర్బంధాలకు గురైందని గుర్తుచేశారు. వేలాది మంది పార్టీ కార్యకర్తలు ఈ ఉద్యమంలో తృణప్రాయంగా బలిదానం గావించారన్నారు. వంద సంవత్సరాలు సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ మహాసభను నియోజకవర్గ పరిధిలోని అమరావతి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యులు పోతుగంటి నాగేశ్వరరావు, పి.వెంకట్రావు మాట్లాడుతూ సీపీఐ మహాసభలకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొమ్మాలపాటి శరత్ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి పి.వెంకట్రావు, సిరియాల శ్రీనివాసరావు, మార్కండేయులు తదితరులు పాల్గొని కరపత్రం ఆవిష్కరించారు.

కేసులకు భయపడేది లేదు: అంబటి

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిన తాము భయపడేది లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తాడికొండ షిరిడి సాయిబాబా మందిరంలో శనివారం బాబు షూరిటీ..... మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి అంబటి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ఏడాది పూర్తయిందని అన్నారు. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా మారిందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో నాశనం చేస్తున్నారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దని హితవుపలికారు. వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఉండవల్లి శ్రీదేవి, డొక్కా మాణిక్య వరప్రసాద్, కత్తెర సురేష్ కుమార్‌లు నాశనం చేశారని మండిపడ్డారు. తాను స్థానికుడనని రానున్న ఎన్నికలలో నియోజకవర్గ సమన్వయకర్త వజ్ర బాబును ఎమ్మెల్యేగా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ముప్పాళ్ళ మనోహర్, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా పోలా రెడ్డి, దూళిపాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగీ మాసోత్సవం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని శ్యామరాజపురం గ్రామంలో శనివారం జాతీయ డెంగ్యూ మాసోత్సవంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటి వలన దోమలు ఎలా వ్యాప్తి చెందుతాయో ప్రజలకు వివరించారు. మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నీటి తొట్లను రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని, దోమతెరలు వాడటం వలన మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. అనంతరం నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో నీటి తొట్లలో క్రిమిసంహారక మందును కలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సద్గురు బాబు, ఏఎన్ఎంలు ఏ.జ్యోతి, ధనలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అన్ని రకాల మొక్కలకు రక్షణగా బేయర్ ఫెలుజిత్

విశాలాంధ్ర-విజయవాడ: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపొడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంధ్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్లు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు. తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్‌ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపొడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ , ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, తక్కువ వ్యయ ప్రయాసలు, పద్ధతులతో వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి, తమ వనరులను సరైన విధంగా వినియోగించడానికి పెరుగుతున్న వ్యవసాయ సవాళ్ల మధ్య లాభదాయకతను పెంచడానికి ఈ ఆవిష్కరణ రైతులకు అవకాశం ఇస్తుందన్నారు. ఫెలుజిత్ యూఎస్‌పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులు కు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

'సబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్' పేరుతో జీవిత బీమాపై అవగాహన క్యాంపెయిన్

విశాలాంధ్ర-విజయవాడ:- లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జీవిత బీమా పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు శనివారం సబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్' పేరుతో నగరంలో బీమాపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా అవగాహన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేషనల్ ఇన్సూరెన్స్ అకాడమీ డిసెంబర్ 2023 అధ్యయనం ప్రకారం ,భారతదేశం ఎక్కువ జీవిత బీమా రక్షణ లోటు ఎదుర్కొంటోందన్నారు ఇది 2019లో 83 శాతం నుండి 2023లో 87 శాతం కి పెరిగింది. ఈ లోటు 18%-%35 సంవత్సరాల వయస్సు గల వారిలో మరింత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇది 90% మించిందని, ఈ పెరుగుతున్న లోటు కుటుంబాల ఆర్థిక భద్రత మరియు ఆకాంక్షలకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుందన్నారు. భారతదేశంలోని అన్ని జీవిత బీమా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీమా అవగాహన కమిటీ ఈ సవాలును పరిష్కరించడానికి, సబ్సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ అనే జాతీయ ప్రచారంలో తదుపరి దశ ప్రారంభించిందన్నారు. ఈ చొరవ ప్రతి భారతీయుడిని, కొత్త ఉత్సాహంతో, జీవిత బీమాను వారి ఆర్థిక ప్రయాణానికి పునాదిగా చేసుకోవడానికి, పెరుగుతున్న అవగాహనను అర్థవంతమైన చర్యగా మార్చడానికి ప్రేరేపిస్తూనే ఉంటుందన్నారు. ప్రధానంగా, ఈ ప్రచారం పొదుపులు పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్థిక రక్షణను తిరస్కరించే సాధారణ అలవాటును సవాలు చేస్తుందన్నారు. జీవిత బీమా ఏదైనా సురక్షితమైన ఆర్థిక ప్రణాళికకు ప్రారంభంగా ఉండాలని ఇది నొక్కి చెప్తుందని, పిల్లల విద్య,ఇంటి యాజమాన్యం మరియు పదవీ విరమణ వంటి ఎక్కువ కాలం లక్ష్యాలకు బలమైన పునాది అందిస్తుందన్నారు. వినియోగదారులలో ప్రవర్తనా మార్పును పెంచడానికి మరియు జీవిత బీమా పరిష్కారాల గురించి అవగాహన మరియు వ్యాప్తిని పెంచడానికి ఈ ప్రచారం ఏడాది పొడవునా ప్రణాళిక చేయబడిందని, టెలివిజన్, డిజిటల్, ప్రింట్, అవుట్‌డోర్ మొదలైన బహుళ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేయబడుతుందని చెప్పారు.

పూలింగ్‌కు రైతులు సహకరించాలి

మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు

విశాలాంధ్ర-నందిగామ:- అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో చేసే మలివిడత పూలింగ్ కు రైతులు సహకరించాలని మాజీ హోం మినిస్టర్ వసంత నాగేశ్వరరావు కోరారు శనివారం మండల పరిధిలోని ఐతవరం గ్రామంలో ఆయన స్వగృహం నుండి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలకు రాజధాని రైతులు పూర్తి మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని ఆయన కోరారు విజన్ 2047 ను భావితరాల వారికి మంచి భవిష్యత్తును అందిస్తుందని పేర్కొన్నారు రాజధాని భవిష్యత్తు కోసం 40 వేల ఎకరాల భూమి అవసరమని పేర్కొన్నారు రైతులు స్వచ్ఛందంగా రాజధాని అభివృద్ధి కోసం భూములు ఇవ్వాలని కోరారు గతంలో చంద్రబాబు నాయుడు మొదటి విడత పూలింగ్ నిర్వహించినప్పుడు ఎలా అయితే స్వచ్ఛందంగా రైతులు తమ పొలాలను రాజధాని కొరకు అందించారో అదేవిధంగా మరో మారు రైతులు త్యాగం చేయవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పెద్దపెద్ద పరిశ్రమలు రావాలని దానికి సమృద్ధిగా వనరులను కల్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని, హైదరాబాదు నుండి రాజధాని లేక ఉత్త చేతులతో వచ్చామని చంద్రబాబు తన మేధస్సుతో రాజధానిని ఏర్పాటుకు అహర్నిశలు శ్రమిస్తున్నాడని కియా మోటార్స్ తదితర పరిశ్రమలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదని తెలిపారు నేడు ఎన్నో సాఫ్ట్వేర్ కంపెనీలు చంద్రబాబు మీద నమ్మకంతో రాష్ట్రానికి క్యూ కడుతున్నాయని తెలిపారు దానికి రాష్ట్ర పౌరులు సంయుక్తంగా మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు, గతంలో రాజధాని భూములకు 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు పేరుపేరునా పాదాభివందనం చేస్తున్నట్లు వసంత నాగేశ్వరరావు తెలిపారు గత ప్రభుత్వ పాలనలో మూడు రాజధానుల పేరిట కాలయాపన చేశారని గత ప్రభుత్వంలో చేసిన అప్పులను చంద్రబాబు తీరుస్తున్నారని గత ప్రభుత్వంలో విమర్శలు ప్రతి విమర్శలు తప్ప అభివృద్ధి జరగలేదని అన్నారు ఇటీవల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కి జనం మీద ఎనలేని ప్రేమ పుట్టుకు వచ్చిందని అధికారంలో ఉన్నప్పుడు పనికిరాని రైతులు నేడు అవసర పడ్డారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పోలవరం ప్రాజెక్టులు మడకచిర ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకత్వం పాల్గొన్నారు.

ఈ నెల 17న బెంట్లీ ఇన్నోవేషన్ డే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్మార్ట్ సిటీలు, హై-స్పీడ్ రైలు నుండి డిజిటల్ నీటి వ్యవస్థలు, స్థిరత్వంతో కూడిన ఇంధన నెట్‌వర్క్‌ల వరకు మౌలిక సదుపాయాల పరంగా పరివర్తన దశలో భారతదేశం ఉంది. హైదరాబాద్‌లో ఈ నెల 17న ది లీలా హోటల్‌లో ఇన్నోవేషన్ దేను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ బెంట్లీ సిస్టమ్స్ నిర్వహించ నుంది. భారతదేశ మౌలిక సదుపాయాల రంగాలలో అర్థవంతమైన పురోగతిని నడిపిస్తున్న డిజిటల్ ట్విన్స్, జియోటెక్నికల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వం, పరిశ్రమ, సాంకేతిక నాయకులను ఒకచోట చేర్చనుంది. బెంట్లీ ఇన్నోవేషన్ డేలో పాల్గొనటానికి ఆసక్తి కలిగిన వ్యక్తులు బెంట్లీ ఇన్నోవేషన్ డే హైదరాబాద్ 2025 వద్ద నమోదు చేసుకోవచ్చు.

టాటా డిజిటల్‌తో జొమాటో భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ: లక్షలాది మంది భారతీయులకు ఫుడ్ ఆర్డరింగ్ అనుభవాన్ని మరింతగా మెరుగుపరచడానికి చేపట్టిన ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్ అయిన జొమాటో, టాటా డిజిటల్‌తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో టాటా డిజిటల్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ - టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్)ను ఉపయోగించి జొమాటోలో తమ ఫుడ్ ఆర్డర్‌ల కోసం చెల్లించే వినియోగదారులకు అసాధారణ విలువను తీసుకురావడానికి రూపొందించిన డిస్కౌంట్ ఆఫర్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేస్తుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా, జొమాటోలో న్యూకార్డ్‌ని ఉపయోగించే కస్టమర్‌లు ఇప్పుడు ప్లాట్‌ఫామ్ ద్వారా చేసే ప్రతి లావాదేవీపై జొమాటో మనీ రూపంలో 10% వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందుతారు. ఈ ఆఫర్ 99 రూపాయలు కనీస ఆర్డర్ విలువతో అన్ని ఫుడ్ డెలివరీ ఆర్డర్‌లపై చెల్లుబాటు అవుతుంది.

అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్‌ను ప్రవేశపెట్టిన క్రాంప్టన్

విశాలాంధ్ర-విజయవాడ: నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కొనసాగించడం ఓ సవాలుగామారిన సమయంలో, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఆవిష్కరించిన అమియో ఫ్రెష్ న్యూట్రి బ్లెండర్ ఈ అవసరానికి సమర్థమైన పరిష్కారంగా నిలుస్తోంది. ఆధునిక వంటగదులకు సజావుగా సరిపోయేలా ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. 400 వాట్ల మోటార్‌తో, ఈ సొగసైన బ్లెండర్ తక్కువ సమయంలో గరిష్ట ఫలితాలను అందిస్తూ సౌలభ్యం, సామర్థ్యాన్ని సమర్థవంతంగా మిళితం చేస్తుంది. రోజువారీ ఆరోగ్యకరమైనభోజన తయారీని సులభతరం చేయడం ద్వారా, క్రాంప్టన్ వ్యక్తిగత ఆరోగ్యం లక్ష్యాలకు తోడ్పడమేకాకుండా, పోషణ, శ్రేయస్సు మరియు సమతుల్య జీవనశైలి వైపు వినియోగదారుల దృష్టిని మారుస్తూ,ఒక అర్థవంతమైన మార్గదర్శకుడిగా నిలుస్తోందని క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ పిఎల్ హెడ్- స్మాల్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ కేతన్ చౌదరి తెలిపారు.

అంగన్వాడీలపై యాప్‌ల భారం తొలగించాలి

విశాలాంధ్ర, ఉయ్యూరు: అంగన్వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న యాపులన్నింటిని ఒక్కటిగా ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు అమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉయ్యూరు పట్టణంలో స్థానిక సిఐటియు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి విస్తృత సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుబ్బారావమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ ను రూపొందించి అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు పాలకులు అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్దిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి కానీ ప్రతి విషయానికి యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని వేధించటం సరికాదన్నారు కొన్ని ప్రాంతాల్లో సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని గుడ్డి ప్రభుత్వాలు అధిక భారాలు మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం అరకొర మెనూ చార్జీలు అమలు చేస్తూ వాటిని సైతం నెలలు తరబడి ఇవ్వకపోవడంతో నెలకు సుమారు మూడువేల రూపాయలు అంగన్వాడి కార్యకర్తలు అప్పులు చేసి మరి చిన్నారులకు లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని వేళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు దీనికి తోడు వేధింపులకు చిరునామాగా మారిన యాపులను రద్దుచేసి ఒకే ఒక యాప్ తో విధులు నిర్వహించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంచారమ్మ, రమాదేవి, సిఐటియు జిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం , అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు రజినా రాణి, లక్ష్మీ,, సువర్ణ లత , లక్ష్మీ ప్రసన్న ,రమాదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.